# వైస్రాయిగారి ప్రకటన.

భారత రాజ్యాంగ సమస్యా పరిష్కారం కోసం వైస్రాయిగారు మళ్లీ కొన్ని సూచనలను చేసినారు. కొత్తగా చేసిన ప్రకటనలోని కొత్త విషయం ఒక్కటిమాత్రం వున్నది. యుద్ధానంతరం భారతీయులందరికి ప్రాతినిధ్యం వహించే సంస్థను సమావేశం చేసి, తద్వారానే భారత రాజ్యాంగ నిర్మాణానికి బ్రిటిషుప్రభుత్వం అంగీకరించినదని వైస్రాయిగారు ప్రకటిస్తున్నారు. అయితే ఇన్నాళ్లనుంచి భారతదేశంతో సంబంధం గల్గివుండిన బ్రిటిషుప్రభుత్వం తన జవాబ్దారీని పూర్తిగా వదలుకొని వెళ్లిపోవడానికి వీలు లేదుగదా అన్నారు.

ఇక మైనారిటీల సమస్య. మైనారిటీలహక్కులకు ఎట్టిభంగము రాకుండా కాపాడే బాధ్యత బ్రిటిషుప్రభుత్వం పైన వున్నదని యిదివరలో స్పష్టీకరించడమైనది. మళ్లీ యిప్పుడు చెప్పేదేమంటే, 1935 వ సం॥పు ఇండియా చట్టాన్ని రివైజు చేసినప్పుడుగాని, దాన్ని పూర్తిగా తీసివేసి, మరొకచట్టాన్ని చేసినప్పుడుగాని మైనారిటీల అభిప్రాయాన్ని బ్రిటిషు ప్రభుత్వం లెక్కచేయనిస్తుంది. ఎక్కువమంది ప్రజలకు అయిష్టమైనటువంటి రాజ్యాంగపద్ధతిని దేశంలో ప్రవేశపెట్టేటందుకు బ్రిటిషు ప్రభుత్వం సమ్మతించదు. మైనారిటీలను బాధించే ఏ రాజ్యాంగపద్ధతికి గూడ బ్రిటిషుప్రభుత్వం సమ్మతించదు అని వైస్రాయిగారన్నారు.

యుద్ధానంతరం ఏర్పడే భారతప్రతినిధి సంస్థకు సోపానములను అమర్చడంలో అనగా దేశంలోని పార్టీలమధ్య సామరస్యభావం పెంపొందడానికి, అందుమీదట అసంబ్లీలో ఏవిధమైన రాజకీయ వ్యవహార పర్యాలోచన చేయవలసినదని, రాజ్యాంగ నిర్మాణసూత్రాలు ఏ ప్రకారంగా వుండవలసినవీ, వీటన్నిటి విషయంలోనూ బ్రిటిషు ప్రభుత్వం భారతప్రతినిధులకు సహాయంచేస్తుంది అని కూడ వైస్రాయిగారు ప్రకటించినారు.

వెంటనే అవలంబించే కార్యక్రమాన్ని గూర్చి మాట్లాడుతూ వైస్రాయిగారిట్లా అన్నారు. పోయినసంవత్సరం అక్టోబరులో డొమినియను ప్రతిపత్తిని ఇండియాలో ప్రవేశపెట్టడం బ్రిటిషు ప్రభుత్వంయొక్క ఆశయమని ప్రకటించబడినది; ఆపైన గవర్నరుజనరలు కార్యసంఘంలోని పదవులను ఎక్కువచేసి, వాటికి భారత ప్రజాపార్టీ ప్రతినిధులను నియమించడానికి ఇండియా గవర్నమెంటు సంకల్పించినదని ప్రకటించబడినది.

అందుకుగాను రాష్ట్రసంఘాల్లోను, కేంద్రంలోను, దేశంలోని రెండు పెద్ద పార్టీలు సహకారంతో వర్తిస్తే బాగుంటుందని ఆలోచిస్తే, దురదృష్టవశాత్తు వారిద్దరికి సమాధానం కుదురలేదు.

మళ్లీ ఈసంవత్సర ప్రారంభంలో వీరిద్దరిని కలపడానికి నేను ప్రయత్నం చేసినాను. కాని వృథాప్రయాసేనైనది. ఇప్పటికి విభేదాలు వుండనే వున్నవి.

ఇటీవల ముఖ్యులైన ప్రజానాయకులతోను, భారత సంస్థానమండలియొక్క అధ్యక్షునితోను, నేనుమాట్లాడి యున్నాను. మా సంభాషణా ఫలితములవరకే బ్రిటిషు ప్రభుత్వానికి తెలుపబడినవి. అందుమీదట మళ్లీ బ్రిటిషు ప్రభుత్వంవారు నన్నీ ప్రకటన చెయ్యమన్నారు.

గవర్నరు జనరలుయొక్క కార్యసంఘంలోకి భారతప్రజానాయకులను తీసుకోవడానికి నిర్ణయమైంది. యుద్ధపు సలహాసంఘాన్ని ఏర్పాటుచేయడానికి నిర్ణయమైంది. ఈ సంఘంలో సంస్థాన ప్రతినిధులుంటారు. ఇంకా ఇతర జాతీయ జీవనంలో ముఖ్యులైనవారికి ఇందులో ప్రాతినిధ్యం వుంటుంది.

ప్రధానమైన రాజ్యాంగ సూత్రచర్చలకు బ్రిటిషువారము వెల్లువఎదుర్కొన్న ఈక్లిష్టసమయం సరియైనది గాదు. ఇండియా యుద్ధసహాయానికి చేస్తుండే ప్రయత్నాన్ని బ్రిటిషు ప్రభుత్వం గుర్తించింది. అత్యుత్సాహం బాగా గోచరించగలందులకు అందులోనే జాతీయైక్యతి పెంపొందగలందులకు తోడ్పడడానికి బ్రిటిషు ప్రభుత్వం ఆలోచించి నన్నీ ప్రకటన చేయమన్నది.

## డా॥ మూంజీగారు

### నెల్లూరు స్టేషనులో అఖండ సన్మానము.

8-8-40 తేదీ మధ్యాహ్నం ఢిల్లీ ఎక్స్‌ప్రెస్సులో శ్రీ డాక్టరు మూంజీ (అఖిల భారత హిందూలీగ ఉపాధ్యక్షుడు) గారు, నెల్లూరు మీదుగా నాగపూరునకు పోయిరి.

హిందూ లీగు నాయకులు, ప్రజలును సుమారు వందమందికిపైగా లీగ పతాకమును ధరించి రైలు ప్లాటుఫారంమీదికి రాగానే కై కై ధ్వానములతో మూంజీగారిని దర్శించి పుష్పమాలాంకృతులం గావించిరి.

అంగట శ్రీ మంగమూరు విశ్వనాథగారు, అష్టకాల సుబ్రహ్మణ్యం, కంచం వెంకటసుబ్బారావు, పువ్వాడ సుబ్రహ్మణ్యం, జి. సుబ్బారెడ్డి, ఆ. ఆదినారాయణ గార్లు నేటి భారత రాజకీయములను, వైస్రాయి స్టేటుమెంటును, లీగువిషయాలు వగైరాలను గురించి ముచ్చటించిరి.

వరాల నెల్లూరికి పెట్టంబయమానంలో మూంజీగారు వస్తారని తెలియుచున్నది.

ఇం. సుబ్రహ్మణ్యం.





*For Booking:*

**Sri Jagadish Films,**

*11, Ormes Road, Kilpauk Madras.*

## మన్నారుపోలూరు దేవస్థాన నౌకరుల మీద ఇనాముల చెర్వు మేర రోడ్డుఫండుకు దావాలు.

—x—

మొత్తం రు 15 - దావాలు 12 - ప్రతివాదులు 28 మంది.

## 7 దావాలలోని ప్రతివాదులు దేవదాసీలు

### లింగంపాడు గ్రామంలో రు 0-1-6 ఒకదావా.

వెంకటగిరిఎస్టేటు మన్నారుపోలూరు గ్రామంలోని శ్రీ అళగుమన్నారు కృష్ణస్వామి వారి దేవాలయానికి వెంకటగిరి జమీందారుగారు ధర్మకర్తగాను, ఊపల్లి వెంకట్రామారావుగారు స్పెషల్ ఆఫీసరుగాను వున్నారు. వీరిపరిపాలనా సౌష్ఠవము ఎంత బాగున్నదో క్రిందివిషయం వలన తెలియగలదు.

మన్నారుపోలూరు గ్రామ నెం 7, 27, 18, 30, 31, 20, 1, 17, 22, 24, 5, 21 గల యినాముల చెర్వు మేర రోడ్డుఫండు రు 15 లు చెల్లించలేదని 28 మంది మీద 12 దావాలు సివిలుకోర్టులో దాఖలు చేయబడినవి. ప్రతివాదులందరును దేవస్థాన నౌకరులు.

పోలూరు ఆసాదయ్య అను వలెను ఉదయం సాయంత్రం దేవునివద్ద డప్పెట వాయించేవాడు. నెం 1 కి జీతం రు 3 లు. ఇతనిమీద 1346 ఫసలీకి 0-2-2, 1347 కి 0-2-2, 1348 కి 0-2-0 కల్లు రు 0-6-0 లకు వడ్డీతోటి రు 0-8-0 లకు ఒకదావా చేయబడింది.

1340 సం॥ 633, 692, 681, 646, 667, 669, 638 నెంబర్ల దావాలలోని ప్రతివాదులు ధర్మకర్త యేలుబడిలోని దేవదాసీలు. వీరు చెల్లించవలసిన యినాంశిస్తు ఫసలీ 1 కి 0-6-0 కంటె అధికంగా వుండదేమో. మన్నారుపోలూరు గ్రామానికి సంబంధించిన 12 దావాలలో ప్రతివాదులు 28 మంది, రావలసిన మొత్తం రు 15 లు.

లింగంపాడు గ్రామంలో రు 0-1-6 లకు కూడా ఒకదావా దాఖలు చేయబడింది.

దేవస్థాననౌకరులుగా వుంటూవుండే వారివద్ద నుండి స్వల్పమొత్తములు వసూలుగాక దావాలు జరుగడం, ఉభయపార్టీలు నెల్లూరు కోర్టుచుట్టూ తిరగడంవల్ల ఎంత అనవసర వ్యయ ప్రయాసలు కలిగించునో చూడండి.

స్పెషలాఫీసరుగారు శ్రద్ధవహించి యుండినట్లయితే యీ నౌకరులకు యిచ్చే జీతాలనుండో, ప్రసాదాలనుండో, లేక మర్యాదనుండో ముందుగా వసూలుచేసి దావాలకు అవకాశంలేకుండా వుండివుండగలదని నానమ్మకము.

ఓయిమన్నారు కృష్ణస్వామీ! నీకైనా యిటువంటి స్వల్పదావాలు యికముందయినా లేకుండా చేయలేవా? లేకపోతే యీదావాలతో నీనౌకరులు చచ్చిపోతారు.

—ఒకవిలేఖరి.

---

## కొన్ని ప్రశ్నలు.

(1) ఇటీవల వెంకటగిరి తాలూకా పొరవోలు గ్రామపైకం వసూలుకొరకే తహశీలుదారుగారు ముకాము చిత్తగించారటనే దీనికి కారణం ఎవరయినా చెప్పగలరా?

(2) లింగసముద్రం గ్రామానికి "రి" గారు, "రి. యిక్" గారు పదేపదే ముకాం చేస్తారటనే ఎందువల్ల?

(3) ఒక ఎస్టేటు తహశీలుదారుగారు, ఒక న్యూ ఇన్స్పెక్టరుగారు ఒకగ్రామంలో జాయింటుగా ఒక కంపెనీ ప్రారంభించినారటనే యీ మహనీయులెవరో చెప్పగలరా?

—రహస్యవేది.

---




మీరాబాయి పరమభక్తురాలు. త్యాగశీలి. నిశ్చల భక్తిచే కృష్ణసాయుజ్యాన్ని పొందింది. నిర్మలప్రేమచే కుంభరాణాను వశముచేసుకుంది. ఆమెగానం అబాలగోపాలాన్ని అలరింపజేసింది. కవిత్వము అందర్ని ముగ్ధులచేసింది. ఐనా కష్టాలుతప్పలేదు. ప్రజలు ఆమెపాతివ్రత్యాన్ని శంకించారు. రాజగురు రాజమాత తన భగవానుని భగ్నంచేయబూనుకున్నారు. అన్నింటినీ జయించింది. ఆమెఅమృతగానాన్ని వినిఆనందించండి.

నవ్యకళావారి **మీరాబాయిలో** - సెప్టంబరులో విడుదల!

డైరెక్షన్. మ్యూజిక్ డైరెక్షన్ : భీమవరపు నరసింహారావు.

For Teertorial rights apply to the producers:—
Navyakala Films Ltd.,
*1, Bishop waller Avenue, Mylapore, Madras.*

*Distributors:*
Sri Sita Rama Pictures,
*Gandhi Nagar, Bezwada.*


## సమ్మాన పత్రము.

"అభినవ తిక్కన" బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారికి, వెంకటగిరిరాజ కళాశాలాంధ్ర ప్రధానాంధ్రపండితపదవినుండి వారు విరమించుకొనిన సందర్భమున 7-8-1940 తేది గావించబడిన విందులో తత్కళాశాలోపాధ్యాయ సంఘము వారు సమర్పించుకొన్న సమ్మానపత్రిక.

ఇదమ్

సింహపురి వేంకటగిరిరాజకళాశాలాంధ్రప్రధాన దీపకరాణాం, "అభినవతిక్కన" బిరుదభూషితానాం, పండిత దుర్భా సుబ్రహ్మణ్యశర్మణాం విరామప్రాప్త్యర్థే కళాశాలోపాధ్యాయసమిత్యా సమర్పితం సమ్మానపత్రమ్॥

మిత్రమణయః శ్రీదుర్భాసుబ్రహ్మణ్యశర్మాణః—

యత్ భవన్త ఏతస్యాం సింహపుర్యాం ఆంధ్రభాగ్యవిధానాత్ అత్ర జనితాః [illegible] ప్రథమే వయసి [illegible] వ్యాకృతశాస్త్ర [illegible] తదేవం భవదర్థ్యతే।—

శ్లో॥ దుర్భావంశసుధాంబుధి
సంజాతః సత్కళానిధిః
సుబ్రహ్మణ్యాభిధఃకవి
రానందం సమతనోద్బుధానాం ఇతి

యదిమే భవంతః అస్యాం కళాశాలాయాం లబ్ధపతిష్ఠాః సరసేవ ఆంధ్రోపన్యాసాస్మృతి [illegible] కళాశాలా విద్యార్థిబృందేన కేవలమాంధ్రశిక్షావిద్యాలయే, పరంతు మండలాంతరేపి ప్రౌఢ [illegible] మనశ్శ్లోక్యతే —

శ్లో॥ సింహపురాంగ్లకళాలయ
ఆంధ్రోపన్యాస జనమనావర్జ
కీర్తి రపరాంశలేఖ
కశ్యేన్యపాంధ్ర పర్యత్కశాలలయే॥

ఇతి

యద్యాపి భవదీయాః తాంత్రాః సుగుణాః [illegible] విశ్వవ్యాయపాం ప్రావ్య [illegible] భవతాం తదేవం.—

శ్లో॥ కవితాస్తికతామపాండితీ
[illegible]
[illegible]
[illegible] ఇతి

[illegible] ఇమే వయం అత్ర [illegible] సమ్మానం [illegible] భగవంతం ప్రార్థయామహే తదేవం.—

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] సుబ్రహ్మణ్యనామ్నాం వదే॥

ఇతి

వేంకటగిరి రాజకళాశాలోపాధ్యాయ
సభాసభ్యాః

—(విక్రమ శతక త్రయోవింశత్యాం)

---

## దమ్మిడీ పోస్టేజి బిళ్లలు.

బర్మాలో దమ్మిడీ పోస్టేజి బిళ్లలు నిన్న వెలువడినవి. ఈవిధంగా దమ్మిడీ బిళ్లలు వెలువడ[illegible] ఆకే మొదటిసారి.

---

# జపాను దుర్మార్గం

జపానుయొక్క విదేశాంగనీతిని రాజకీయ కార్యక్రమం అనవచ్చు. దక్షిణాసియాకు చెందిన ఈస్టిండీసు దీవులు, ఫ్రెంచివారి ఇండోచైనా జపానుయొక్క ఆధిపత్యం క్రిందికి రావలయునని జపాను విదేశాంగమంత్రి మట్సూవోకా ప్రకటిస్తున్నాడు.

బర్మా - చైనా రహదారి మూతకు ఆంగ్ల ప్రభుత్వం ఒడంబడినందుకు, జపాను ప్రధాన నగరమైన టోక్యోలోని పత్రిక ప్రముఖులు పత్రికా రచయిత ప్రముఖులు ఆయన ఆంగ్లేయులను నిష్కారణంగా నిర్బంధంలోవుంచి జపాను ప్రభుత్వంతన కృతజ్ఞతను వెల్లడిస్తున్నది. షాంగై నగరంలోని ఆంగ్లేయులకు ప్రాణహాని కలిగే పరిస్థితివచ్చింది. మొన్న టీనలదాకా టియంట్సిను ప్రాంతంలోని ఆంగ్లేయులను జపాను భరించరాని అవమానాలపాలు జేసింది. ఇప్పుడు షాంగై టోక్యో నగరములందలి ఆంగ్లేయులవంతు వచ్చింది. బ్రిటీషు విదేశకార్యాలయంవారి అపీజు మెంటు (సంతృప్తిపఱచే) పాలసీవల్ల యిట్లాకానే అవుతుందని దూరదృష్టిగల ఆంగ్లవిమర్శకులు ఇదివరకే జెప్పినారు. చేంబర్లేను ప్రధాని ఈ అపీజుమెంటు పాలసీయొక్క చాంపియను. ఎంత 'అపీజు' చేసినా నాజీనియంతకు సంతృప్తి కలుగలేదు, యుద్ధం రానేవచ్చింది. ఇక చేంబర్లేను పనికిరాడని చర్చిలును ప్రధానిగా ఆంగ్లపార్లమెంటు నియమించింది. చర్చిలు మంత్రిత్వంతో యుద్ధకార్య నిర్వహణం నిర్విఘ్నంగా చక్కగా యింతవరకు జరిగిందనే చెప్పాలె.

కాని తూర్పుఆసియా రంగంలో చేంబర్లేను మంత్రిత్వానికి భేదం కన్పించడంలేదు. రామేశ్వరంపోయినా శనేశ్వరం పోదన్నట్లు, చేంబర్లేను పోయిచర్చిలు వచ్చినా, ముఖ్యమైన పాలసీ మార్పు కాలేదు.

జపానులో క్రొత్త మంత్రివర్గం రాగానే విదేశాంగమంత్రి మట్సూవోకా చెప్పనే చెప్పినాడు. మాటలుకాదింక చేతలు కావాలె.

ఇవిగో ఆచేతలు. నిరపరాధులైన ఆంగ్లేయులను హింసపెట్టి, ఏవిధంగానూ ఆంగ్ల ప్రభుత్వముగాని, ఆంగ్లేయ పౌరులుగాని, చైనాకు సహాయంచేయ కూడదని, చైనాను జపానుకు వప్పగించి ఇంగ్లడు మాట్లాడక వూరుకోన వలెనని, ఇంగ్లండు నీవిధంగా జపాను బెదరించడానికి సంకల్పించుకొన్నది. ఆంగ్లపార్లమెంటులో చైనా, జపాను రెండింటితోను ఇంగ్లండు సంఖ్యతో వుంటుందని, హాలీఫాక్సు ప్రభువు ప్రకటించినాడు. అట్లాకాకుండా ఒక్క జపానుతోనే ఇంగ్లండు స్నేహంజేసి, తూర్పుఆసియా రంగంలో జపాను దేశాన్ని అధినేతగా ఇంగ్లండు గుర్తింపవలయునని జపాను ప్రభుత్వసంకల్పం.

కనక ఇంతటనైనా చర్చిలుప్రధాని చేంబర్లేను విధమును మానివేసి, వ్యవదు పూర్వకంగా చైనాకు సంపూర్ణ సహాయం చేయడానికి పూనుకుంటేమంచిది.

సోవియటురష్యా ఆదర్శాన్ని బ్రిటను అనుసరించగూడదా? చైనాసర్వసేనాని చైయాంగుశేకుకు రాజకీయాలకు సోవియటు రష్యా రాజకీయాలకు తత్వతః వైరుధ్యం వున్నప్పటికి రెండు కారణాలవల్ల రష్యాచైనాకు సహాయం చేస్తున్నది. ఒకటి, తనకు శత్రువైన జపాను వ్యాప్తిని చైనా అరికట్టుతున్నది. రెండు, చైయాంగుశేకు ధనికసామ్య రాజకీయవేత్త అయినప్పటికి, ఆయన నడిపించే ఉద్యమంలో జాతీయతాంశం, కేవలంలక్షమై వహించే సామ్రాజ్య వ్యతిరేక జాతీయ ప్రజాస్వామ్య శక్తులకొఱ్ఱులను రష్యా ఉత్సాహపరించును.

ఇంగ్లండుయొక్క పాలకవర్గ రాజకీయతత్వానికి చైనాభూద్యమ ప్రధాన రాజకీయతత్వానికి తత్వతః అంగీకారంవున్నది. కెంమూఖ్యంక సామ్య ప్రజాస్వామ్యశక్తులే. చైనా ఇంగ్లండుకు శత్రువైన జపానువ్యాప్తిని చైనా అటుంక పఱచడం లేదా? ఈరెండు కారణాలవల్ల నాయకుపై యింగ్లండు చైనాకు పరిపూర్ణమైన సహాయం చేయవలసి వుంటుంది.

కాని చైనా జాతీయోద్యమంలో రష్యా గుర్తించిన ప్రజాస్వామ్య విప్లవచైతన్యం ఆంగ్ల సామ్రాజ్యవాద దృక్పథంలో భూతంలాగానో, దయ్యంలాగానో, కన్పిస్తుంది. ఈ 'పిశాచభయం' పోతే నేగాని ఆంగ్లప్రభుత్వం జపానుకు పాఠం నేర్పలేదు.

యూరపు ఖండంలో ఫ్రాన్సుకు పట్టినఆధోగతివల్ల చేంబర్లేనియుంవల్ల, లోకంలో ఇంగ్లండు పోగొట్టుకున్న ప్రతిష్టవల్ల, చర్చిలీయ అధ్యాయంలోనైనా ఆంగ్లరాజకీయ వేత్తలు గుణపాఠం నేర్చుకుంటారా?

---

## మహాత్ముని హితవు.

### సత్యాగ్రహం - కాంగ్రెసుసంస్థ

జూలై 25 తేదీన కామన్సుసభలో సోరన్సునుగారు ఇండియాను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ, ఇండియాలో విశేషంగా క్లిష్టమయిన పరిస్థితి ఇప్పుడేమీ లేదని భారత సెక్రటరీ అమెరీగారు శెప్పినారు.

ఆప్రకటనపై అగస్టు 4 వ తేదీ హరిజన పత్రికలో 'సత్యాగ్రహమును గురించి' అనే శీర్షిక క్రింద గాంధీజీ వ్యాఖ్యజేసినాడు.

ఆవ్యాఖ్యయొక్క సారాంశమిది. బ్రిటిషు ప్రజలను యిప్పుడెదుర్కొన్న ప్రమాదావస్థలో బ్రిటిషు ప్రభుత్వాన్ని బాధించడం సమంజసంగా వుండదనే వుద్దేశ్యంతో కాంగ్రెసు యిన్నాళ్లవరకు సత్యాగ్రహ వుద్యమాన్ని ప్రారంభించలేదు. కొంతకాలం గరకు నిగ్రహించి వుండుటవల్ల అభిమానం సత్యాగ్రహికి బలమునిస్తుంది. అంతేకాని, కాంగ్రెసు వూరకున్నది గనుకయని ప్రభుత్వాని యిదే చాలకపోతే చిక్కువస్తుంది. ఇప్పటికే నాలానా అమెరీగారన్నట్లు గవర్నమెంటు యిష్టంవచ్చినట్లు అరెస్టులు సాగిస్తూ కాంగ్రెసును లక్ష్యంకేయక పోవడానికి కాంగ్రెసు నాయకత్వపు మెతకదనమే కారణమని చాలామంది కాంగ్రెసు వాదులకు అనుమానం గల్గియున్నది. వారిఅనుమానం నిజమేనని సాకు తోచినట్లయితే కాంగ్రెసులో ఎన్నిలోపములు వున్నప్పటికి సత్యాగ్రహమనే సైన్యమువల్ల పోట్లాటకు మార్గం కన్పించకపోదు. నేనే ప్రారంభిస్తానుకూడ.

కాని అటువంటి క్లిష్టపరిస్థితి రాకూడదని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వచ్చినట్లయితే నాసత్యాగ్రహవుద్యమంలో కొద్దిమందిమాత్రమే వుంటారు. కాంగ్రెసుసంస్థను సత్యాగ్రహంలోకి నడిపించవలెనంటే నిర్మాణ కార్యక్రమం సత్యాహింసల్లో నమ్మకము లేనివారు కాంగ్రెసును వదిలి పోవలసి వుంటుంది.





ట్రేడ్‌మార్కు



రిజిష్టరు 2480


కాకర్లకామాక్షయ్యగారి

## పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, కుష్ఠువాతం, వణుకు, తిమ్మిర్లు మొదలగు కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల కొబ్బులు మాత్రమే వుపయోగించుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు, కాకర్లవారివీధి, కాశమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.




## ఆంధ్ర వేదములు

ఋగ్వేదము.

శ్రీ [illegible] శాస్త్రిగారు అనువాదకులు

[illegible] ప్రతి 1 కి 2-8-0.

దొరకు స్థలము— [illegible]

ట్రంకురోడ్డు,

నెల్లూరు.

## అఖిలభారత బర్మా సింహళదేశ
# మేయర్ల మహాసభ

———

మేయర్ అంటే? చిన్నచిన్న పట్టణాలలో మునిసిపాలిటీలకు చేర్మనులాగే గొప్ప సిటీలలో కార్పొరేషనుకు మేయర్ వుంటాడు. అంటే ఇది గవర్నరుకు తరువాత రెండవసీట్‌తో సమానమన్న మాట. ఓ పెద్దవూరికి ఒక మేయరున్నాడంటే ఆవూరికి అతనే మొదటి పౌరుడు (ఫస్టుసిటిజన్) గా పేర్కొనబడతాడు. యీ మేయర్ల మహాసభే మద్రాసులో ఆగష్టు 2వ తేదీ జరిగింది. కలకత్తా మేయర్ అబ్దుల్ రహిమాన్ సిద్దికీ, కరాచీ మేయర్ లాల్జీ మెహరోత్రా, కొలంబో మేయర్ ఎ. ఆర్. గుణసినా, ఇంకా కరాచీ డిప్యూటీ మేయర్లూ, మాజీ మేయర్లూ, పెక్కు మంది కార్పొరేషన్ సభ్యులు సభకు విచ్చేశారు.

### అధ్యక్షుని తొలిపలుకులు.

"మేయర్ పదవిలో వుండేంతకాలం ప్రభుత్వంతో సహకారంగా మెలిగేదానికి యేకీవా అభ్యంతరముంటే ఆపదవికి వెంటనే రాజీనామా నోకటం మేలు" అని సత్యమూర్తి గారు అధ్యక్షత వహిస్తూ మైసభలో చెప్పారు.

ప్రస్తుతము పురపాలక సంఘాల్ని కలతపెడుతూన్న సమస్యలు బహుళంగా వున్నయ్. అన్ని పాలనలూ ప్రస్తుతంకన్నా ఉత్తమమార్గాల్లో ప్రవేశపెట్టి, అన్నిస్థలాల్లో సుహృద్భావాన్ని పెంపొందింపుకోవాలి. శాసన సభలలో జరిగే కార్యకలాప చర్చలకు సభలు సోపానాలవంటివి. యీ మద్రాసు నగరంలోనే పరిష్కరింగావలసిన సమస్యలు చాలా వున్నాయి, మద్రాసు నగరాన్ని సుందరవంతంగా తయారు చేయడానికి మేయరుగారు గావించుచున్న ప్రచారము ప్రశంసనీయంగావుంది. మేయరుగ నున్నంతకాలం అతని బాధ్యత, గౌరవము, విధి వీటివల్ల స్పష్టమౌతూంది.

పురపాలనలో రాజకీయాలకు తావులేదు.

అందుకోసం మేయర్ పదవిలో నున్నంతకాలం పక్షసమ వేశాలకు హాజరవడం మాని రాజకీయాల్ని పరిపాలనా విషయంలో విసర్జించి నిష్పాక్షికంగా వర్తించాలని చెప్పుతూ, సభకు విజయాశిస్సులిస్తూ వెనుకటి మేయర్ కుమారరాజా ముత్తయ్యచెట్టియారుగారు వుపన్యసించారు.

వచ్చిన మేయర్లంతా పలుకిన ప్రశంసా వాక్యాలతో మైనుడువుల్ని ఏకగ్రీవంగా ఆమోగించి బలపరిచారు.

తరువాత సత్యమూర్తిగారు అధ్యక్షస్థానమలంకరిస్తూ "మేయర్ పదవుల గౌరవాన్ని, వారి సంప్రదాయాల్ని కాపాడేదానికి యీ సభలు వుపకరిస్తాయి. యీ సందర్భంలో మేయర్లందరికీ మద్రాసు తరఫున స్వాగతమిస్తున్నాను.

భగవంతుడొకటిగా సృష్టించిన భారత సింహళములను విడదీయడానికి మానవ మాత్రులకు సాధ్యమయ్యేపనిగాదు. స్వతంత్ర భారతదేశం సింహళాన్ని నెప్పుడూ జయించేకాంక్ష పెట్టుకోదు.

### మేయర్ నిష్పాక్షిక దృష్టి.

ముత్తయ్య చెప్పినట్లు మేయరు పక్షాభిమానరహితుడుగా వుండాలి. విమర్శనుండాడికి అధ్యక్షుడెంతమాత్రమూ చలింపగూడదు.

అధ్యక్షుడనా మానవ మాత్రుడే గనుక అతని పక్షయంలో లోట్లుపొట్లుండవచ్చు. అధ్యక్షస్థానంలో వుండేంతవరకూ అతన్ని గౌరవించాలి. పౌరుడనా నగరశ్రేయాన్ని అభిలషిస్తూ ప్రభుత్వంతో సహకారంగా వర్తిస్తుంటాము. అయినా దేశ కాంగ్రెసుసంస్థ ప్రారంభించేవాంఛలలో ఒకజ్ఞాని మరువరాద్దండి. సభలో యేపక్ష్యవక్తికైనా వాక్స్వాతంత్ర్యముండుటకు అడ్డుండరాదు.

అట్లని యిష్టవచ్చినట్లు తలాతోకా లేకుండా విమర్శించగూడదు, మేయరుకు అర్థమైనంత వరకు కార్యనిర్వాహక అధికారంగూడా వుండాలి. మేయరుకు, కమీషనరుకు, కార్యనిర్వాహక శాఖకు మంచిసామరస్య ముండాలి.

### అధికార మిమర్శ.

గత మేయర్ల సభలో ఆమోదింపబడ్డ తీర్మానాల్లో, నగరంలోని క్షైర్యము చూచుటకు మేయరుకు అనుమతి నిరాకరణను ప్రభుత్వంతిరుగా ఆలోచించాలి.

### ఆడంబర పర్యాలోకనం:

ఇక మేయర్, దుస్తులు, ఆహారం, దండం మొదలైనవి హెచ్చు ఖర్చులు లేకుండా చూచి దానికి అనుమతి నివ్వాలి.

మానవజన్మం ఎత్తింతర్వాత కొంచమైనా ఆడంబరం గర్వం వుండేది సహజం, మహామహా దేవతలుగూడా సిలువగిల హారాలను దుస్తున్ని ధరించేవారు. అందుకోసం ఆడంబర గర్వం అసహజం కానేరదు. ప్రతిప్రజాహిత కార్యంలో మేయరుకు ప్రవేశముండాలి. ఏటేటా యీలాంటి సభలు జరపటం ఆ అధికారాని కొంత మెరుగు దిద్దినట్లుంటుంది. అందుకవకాశమివ్వాలి. ఉపన్యాసము చేయవలసి వచ్చిన మేయర్ అధ్యక్షస్థానమునుండి బయటికివచ్చి మాట్లాడాలి. నిబంధనలు మారాలి. ప్రతికార్పొరేషన్‌లో ఒక డిప్యూటీ మేయర్ అవసరం. భిక్షుక సమస్య, గృహనిర్మాణసమస్య, కచేరీల పరిశుభ్రపరచుట మొదలైన సమస్యలలో ప్రజలకూ, పరిపాలనా సంఘానికి సహకార మవసర" మని చెప్పుతూ యింకా కొందరు మాట్లాడిన తర్వాత సత్యమూర్తిగారు సభను దిగ్విజయంగా సమాప్తి చేసిన తర్వాత సాయంకాలం 5-30 గంటలకు కార్పొరేషన్ సమస్యలు చర్చించడానిగ్గాను రహస్య సమావేశం జరిగింది.

———

### పౌరహక్కులు,

చెన్నపురి పౌరస్వాతంత్ర్య సంఘంవారు జులై 27 వ తేది సాయంకాలం రాయిపేట మహాజన సభాభవనంలో సమావేశమై మితిమీరి ప్రయోగింపబడే ఇండియారక్షణచట్టాన్ని ఖండించివారు.

★

### ఇండియాలో యుద్ధవిమానాలు.

ఇండియాతరఫున బ్రిటిషుప్రభుత్వం అమెరికాకు వెళ్ళి, ఇండియాలో యుద్ధ విమానాలు తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మాణం చేయడానికి అమెరికను కంపెనీలతో మాట్లాడుతున్నారట.

★

### నిరుద్యోగ సమస్య.

సింధు రాష్ట్రంలోని నిరుద్యోగులకు పని కల్పించే వుద్దేశ్యంతో చిన్నవైనా మంచి పరిశ్రమ స్థాపించగలిగినవారికి సింధు ప్రభుత్వం 10 లక్షల రూపాయల గ్రాంటు నివ్వడానికి సిద్ధంగా వున్నది.

---

సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అ మృ తాం జ న ము

———

RINGWORM OINTMENT · AMRUTANJAN Ltd. · BOMBAY, MADRAS, CALCUTTA

## తామర మందు

సకలవిధములైన చర్మవాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

---

"శాంతాచికిత్సాశ్రమము" — డాక్టర్ సి.ఎ. కె. చార్య.

# పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు)

హెడ్డాఫీసు: ఒంగోలు :: బ్రాంచి: నెల్లూరు.

నెల్లూరులో గురువారం మొదలు ఆదివారం వరకు ఉందురు.



కన్సల్టింగు ఫీజు రూ. 1—0—0

టవునులో యింటికివచ్చి పరీక్షించి సలహాయిచ్చుటకు రూ. 2—0—0

పరీక్షాసమయములు!

ఉదయం 7 గంటలు మొదలు 9-30 వరకు

సాయంత్రం 3 ,, ,, 5 వరకు

తక్కిమ్మరోజులలో ఒంగోలు లోనుందురు.

సర్వవిధ రోగములకు, రోగులు కోరెడి ఆహారములతో

శ్రీమాన్ చిలకపాటి ఆచార్యులగారి "శాంతాచికిత్స"

ఈ నవీన చికిత్స, దేశకాలస్థితులను, బలా, బలములను గమనించిచేయుదురు.

---



---



## నల్లత్రాచు

కాటువేసి విషము క్రక్కినా యింక ఆ విషానికి విరుగుడులేదు.

నల్ల త్రాచువంటిదే - మానవునకు నిరుత్సాహము కలిగించు నీరసము. త్రాచు విషమునకు తిరుగులేకున్న లేకపోవచ్చు. గాని మానవుని నీరసమునకు — నిస్సత్తువకు అదృష్టవశాత్తు విరుగుడువున్నది. అది 'అమృత' సేవనము.

మానవుని ఆవరించు నిస్సత్తువను పారద్రోలి, ఉష్ణరక్తమును జీవితోత్సాహము నిచ్చునది

"అ మృ త"

కేసరికుటీరం, మద్రాసు. ఏజెంట్లు శీతారాం జనరల్ స్టోర్సు బెజవాడ.

# సెప్టెంబరు నెలలో విడుదల!




భారత స్త్రీ ప్రేమింపదగ్గది ఒక్క పతి తప్ప ఇంకే ముంటుందీ అంటుంది: —ఇందిర.

* * *

ఆడువారిని ఆటవస్తువులుగా భావించవద్దుఅంటుంది: —లీల.

●

రెండూ ఆదర్శాలే:
ఏది ఉత్తమమైనది?

●

చూడండి 'ఇల్లాలు'

●

శ్రీ కాంచనమాల, రాజ్యం, బాలసరస్వతి,
ఉమామహేశ్వరరావు, రాజేశ్వరరావు,
సీతాపతిరావు, సూరిబాబు, రాఘవన్.
మొదలగు ప్రసిద్ధ నటీనటులు పాల్గొన్నచిత్రం.

●

డైరెక్టరు
**జి. రామబ్రహ్మం**

*For Booking apply to:*
Saraswati Talkies Ltd,
**Bezwada**

●

*Branch:*
GANDHINAGAR,
**Bangalore City.**

Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore,